www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 7 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పాఠశాలలో కొలంబియా యూనివర్సిటీ బృందం పరిశీలన

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని కరేడ్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ బాలికల పాఠశాలను మంగళవారం కొలంబియా యూనివర్సిటీ స్కాలర్ ప్రొఫెసర్ అలెక్స్‌ఏబుల్, అసోసియేటివ్ ప్రొఫెసర్ బృందం సందర్శించింది. ఆయన విద్యార్థులకు ఏ విధమైన విద్య సౌకర్యాలు ఉన్నవి. సాంకేతికపరంగా ప్రభుత్వ ఎలాంటి మెరుగులైన అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎంఇ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ కలిగిన ట్యాబ్లను అంది స్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కొడాలిరజినీ ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరేడు పాఠశాలను సందర్శించిన కొలంబియా బృందం

'కావ్య'కు ఇంటి పోరు..!

టిడిపిలో ఐదేళ్లు పనిచేసినా, పోరాటం చేసినా, టికెట్ వచ్చే సరికి రాజకీయాలు మారిపోతున్నాయి. ఆర్థిక, హంగ బలమే కీలకంగా మారుతోంది. కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి పేరును అధిష్టానం ప్రకటించింది. నాలుగున్నరేళ్లుగా కావలి పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సుబ్బానాయుడు పనిచేశారు. ఇటీవల పసుపులేటి సుధాకర్ టిడిపిలో చేరారు. ముగ్గురు వ్యక్తులు తమకు టికెట్ వస్తుందని ఆశపడ్డారు. చివరికి కావ్య కృష్ణారెడ్డికి టికెట్ రావడంతో ఇద్దరు నేతలు గుర్రమంటున్నారు. సుబ్బానాయుడు మౌనంగా ఉన్నప్పటికీ పసుపులేటి మాత్రం నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ఇండిపెండెంట్‌గానైనా పోటీచేస్తానని చెబుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నేతలు సర్దుబాటు చేసినా కావ్యకు ఏమాత్రం సహకరిస్తారో చూడాలి

- ❍కావలి అభ్యర్థిగా అధిష్టానం ప్రకటన
- ❍'పసుపులేటి' తగ్గేదేలా అంటున్నారు.
- ❍సుబ్బానాయుడు పరిస్థితి ఏమిటి

కావ్య కృష్ణారెడ్డి, కావలి టిడిపి అభ్యర్థి

పసుపులేటి సుధాకర్, సుబ్బానాయుడు సఖ్యతగా ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :కావలి నియోజకర్గ టిడిపిలో ఇంటిపోరు ఎక్కువైంది. నాలుగేళ్లు పార్టీ కోసం పనిచేన వ్యక్తులకు కాకుండా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో మాజీఎంపిపి కావ్య కృష్ణారెడ్డిని పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఏడాది నుంచి ఆయన పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారు. చంద్రబాబు నాయుడును పలుమార్లు కలిశారు. పార్టీకి ఆర్థికంగా సహాయపడుతానని, తాను విజయం సాధించుకోడానికి భారీగా ఖర్చుపెట్టుకుంటానని అధినేత దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. గతంలో ఒంగోలులో జరిగిన టిడిపి మహానాడులో కోటి రూపాయల విరాళం ఇచ్చారు. అప్పటి నుంచి లోకేష్ పాదయాత్ర సమయంలోనూ కృష్ణారెడ్డి నియోజకవర్గంలో తిరిగారు. ఆర్థికంగా ఆయన బలంగా ఉన్నప్పటికీ హంగ బలం ఎంతో తెలియాల్సి ఉంది. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్‌గా ఎం.సుబ్బానాయుడు నాలుగన్నర సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. గత ఎన్నికల తరువాత బీద మస్తాన్‌రావు వైసిపికి వెళ్లినప్పటికీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో సఖ్యతగా ఉంటూ కావలి నియోజవర్గంలో పార్టీకి అభివృద్ధికి పనిచేశారు. అనేక కేసులు పెట్టినా పార్టీని వీడలేదు. అభ్యర్థి ఎవరూ పోటీకి రాకపోవడంతో తానే ఉంటానని చెప్పుకొని తిరుగుతున్నారు. చిన్న స్థాయి నుంచి ప్రముఖ వ్యాపారిగా ఎదిగిన కావలి నియోజకవర్గానికి చెందిన పసుపులేటి సుధాకర్ గతంలో జనసేన, బిజెపిలలో పనిచేశారు. కావలి టికెట్ ఆశించిన ఆయన కొద్ది రోజులు కావలిలో తిరుగుతున్నారు. ఆయన, ఆయన సతీమణి సొంత నిధులు ఖర్చుపెట్టి, అభ్యర్థిని తానేనని, బాబు చెప్పారంటూ నిన్నటి వరకు ప్రచారం చేశారు. కావ్య కృష్ణారెడ్డికి కేటాయించడంతో ఇద్దరు నేతలు కినుకు వహించారు. సుబ్బానాయుడు మౌనంగా ఉన్నారు. బీద రవిచంద్రకు అత్యంత సన్నిహి తుడుగా ఉన్న ఆయన రవిచంద్ర సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది. రవిచంద్ర రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉండడంతో ఆయన కావలి నియోజ కవర్గంపై దృష్టిపెట్టలేదని తెలుస్తోంది. పసుపులేటి సుధాకర్ మాత్రం తగ్గేదేలా అంటున్నట్లు తెలుస్తోంది. కావ్య కృష్ణారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించినా ఆయన నియోజకవర్గంలో ప్రచారం మాత్రం నిలపలేదు. వాహనాలు, మను షులను పెట్టి ప్రచారం చేసుకుంటున్నారు. సుధాకర్ సతీమణి సై అంటు తిరుగుతున్నారు. పార్టీ టికెట్ రాకపోయినా ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సుబ్బానాయుడు, పసుపులేటి సఖ్యతగా ఉంటు న్నారు. పసుపులేటి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా, ఒక వేళ పార్టీ పెద్దలు సర్దుబాటు చేసినా కావ్య కృష్ణారెడ్డికు ఇరువురు నేతలు సహకరిస్తారా లేదా చూడాలి.

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పరిస్థితి ఏమిటి..!

రాజ్యసభలో 'వేమిరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ అభివృద్ధి ఏమిటని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి ఎప్పుడు ప్రారంభమైంది? ప్రాజెక్టు అంచనా వ్యయం, ప్రాజెక్టు పూర్తికి నిర్దేశించిన కాలపరిమితి. మొత్తం కేటాయించిన నిధులలో ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం వివరాలు, ప్రాజెక్ట్ ఎప్పటిలోగా పూర్తవుతుందని ప్రశ్నించారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టు 2020లో సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద నీలి విప్లవం సమీకృత అభివద్ధి, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా శాఖ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ మోడ్‌లో సాగరమాల పథకం కింద ఈ ప్రాజెక్టు మంజూరు చేయబడిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలు సెప్టెంబర్ 2021లో ప్రారంభమైనట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నివేదించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.288 కోట్లలో కేంద్రం వాటా రూ.138.29 కోట్లు అని వివరించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించినట్లు చెప్పారు.



రాజ్యసభలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

డ్రైవర్లపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు

-16న దేశవ్యాప్తంగా డ్రైవర్ల సమ్మె
'ఎఐఆర్‌పిడబ్ల్యుఎఫ్' అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

మాట్లాడుతున్న ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి-నెల్లూరు :డ్రైవర్లపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను విడనాడాలని ఎఐఆర్‌పిడబ్ల్యుఎఫ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం నగర జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్లను జైళ్లకు పంపించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సెక్షన్ 106(1) (2) చట్టాలు ఉన్నాయన్నారు. ఆ చట్టాలు రవాణా రంగ కార్మికుల మెడకు ఉరితాడుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చట్టం అమలైతే హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్ కు 10 ఏళ్ల వరకు జైలు శిక్ష, అధిక మొత్తంలో జరిమానా విధించనున్నారని తెలిపారు. ఈ ప్రమాదకరమైన చట్టాల రద్దు కోసం దేశవ్యాప్తంగా డ్రైవర్లు కదం తొక్కుతున్నారన్నారు. ఆ ప్రమాద కరమైన చట్టాన్ని ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త డ్రైవర్ల సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆటో కార్మిక సంఘం నగర కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా పి నాగూర్ కార్యదర్శిగా పి మురళి ట్రెజరర్ గా బాబురావుతోపాటు మరో 9 మంది ఆఫీస్ బేరర్స్‌గా మొత్తం 23 మందితో నగర కమిటీని ఎన్ను కున్నారు. ఆటో యూనియన్ నగర అధ్యక్షులు నాగూర్ అధ్యక్షతన జరిగిన ఈ జనరల్ బాడీ సమా వేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు రాజా, సురేష్ పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నెల్లూరు :జిల్లాలో 10వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మున్సి పల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్‌ఓ లవన్న, ఏ ఎస్ పి శ్రీనివాసులు, డిటిసి చందర్, డి పి ఓ సుస్మిత, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ డీఈవో లక్ష్మి తదితరులు ఉన్నారు.

472 మందికి వైద్య పరీక్షలు

గుడ్లూరు : మండలంలోని నరసాపురం సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో 472 మంది రోగులకి మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు, షుగరు , బిపి, జ్వరం, జలుబు, దగ్గు తదితర వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి విభాగం వైద్యులు కె వెంకటసుబ్బయ్య ఉన్నారు.

కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల
క్రమద్ధీకరణపై నిర్లక్ష్యం సరికాదు

నెల్లూరు :కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు క్రమబద్ధీకరణపై కాలయాపన చేయడం సరికాదని ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎన్‌జిఒ అసోసియేషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు,నాయుడు వెంకట స్వామి మాట్లాడారు. 11వ పి ఆర్‌సి బకాయిలతో పాటు మూడేళ్ల సరెండర్ లీవులు, ఎపి జి ఎల్ ఐ,జి పి ఎఫ్,మెడికల్ రీ ఎంబర్స్మెంట్ బిల్లులు ఒక్క నయా పైసా కూడా చెల్లించడం లేదన్నారు. 12 వ పిఆర్‌సి కమిటీ ని నియమంచిన వారికి ఇప్పటివరకు ఎటువంటి సదుపాయాలు కల్పించలేదన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రానిపక్షంలో ఈ నెల 11వ తేదీన రాష్ట్ర స్థాయి జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో అన్ని జెఎసి భాగస్వామ్య సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. జిల్లా ఎపి.ఎన్.జి.జి.ఒస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు నందిమండలం. ఆంజనేయ వర్మ ఆర్గ నైజింగ్ కార్యదర్శి.గాదిరాజు. రామకష్ణ, ఉపాధ్యక్షులు, ఈదూరు.కరుణమ్మ,నల్లగొండ్ల మధు,డి కష్ణం రాజు,కె వి కష్ణ కుమార్,ఎస్ శ్రీధర్ జిల్లా సంయుక్త కార్యదర్శులు నాగిశెట్టి. గిరిధర్, ఈదూరు విజయ కుమార్,కడెం. రాజేంద్ర,లక్కాకుల.పెంచలయ్య, సంయుక్త కార్యదర్శి జి. సువర్ణ మరియు నెల్లూరు సిటీ అధ్యక్ష, కార్యదర్శులు రామకష్ణా రెడ్డి ,డేగల మార్కండేయులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నెల్లూరు :క్రీడలు, యోగా, వ్యాయామం వంటివి విద్యార్థులకు మానసికోల్లాసాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టరు డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం వనంతోపు సెంటర్, జనహిత వాత్సల్య చిన్నారుల వద్దుల ఆశ్రమం, భారతీయ విద్యా వికాస్ స్కూల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ఆరోగ్యాన్ని పెంపొందింపజేసేందుకు తోడ్పడతాయని తద్వారా విద్యార్థులు చదువుల్లో, అన్ని రంగాల్లో కూడా మంచిగా రాణించవచ్చన్నారు. జనహిత వాత్సల్య ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి సాంబశివరావు మాట్లాడారు. ఈహెచ్ఎస్, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా మంచిగా సేవలు అందే విధంగా వ్యవహరిస్తున్న ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఏపీజిఎఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, ఉద్యోగ సంఘ నాయకులు సేవా టీమ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. సేవా టీం నిర్వాహకులు అరవ పరిమళ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఏరియా వైద్యశాల కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రతినెలా ఒకటో తేదీ జీతాలు చెల్లించాలని, పిఎఫ్ సమస్యలు పరిష్కారం కొరకు కలిసి పనిచేయాలని తెలిపారు. కందుకూరు ఏరియా వైద్యశాల కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక జరిగింది.అధ్యక్ష కార్యదర్శు లుగా టీ రాజు, బి మరియమ్మ, కోశాధికారిగా ఎస్‌కె ఖాజాబీ ,ఉపాధ్య క్షులుగా కే చిన్నమ్మాయి, దాసరి సుబ్బులు, సహాయ కార్యదర్శులుగా గురిజాల ప్రమీల, ఏ విక్టోరియా కమిటీ సభ్యులుగా జి జార్జి, కె ఏసులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సిఐటియు నుండి ఎస్ఎ గౌస్ ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ కార్మిక సమస్యల మీద నూతన కమిటీ బాధ్యతగా పనిచేయాలని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు ఆస్పత్రి కాంట్రాక్టు నూతన కమిటి సబ్యులు వీరే

పెంచలకోనలో 'కురుగొండ్ల' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -రాపూరు : మండలంలోని పెంచలకోనలోని పెనుసుల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని టిడిపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కురుగొండ్ల రామకష్ణ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాపూర్ మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ఆర్గనైజర్ సెక్రెటరీ పచ్చిగర్ల రత్నయ్య తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకష్ణ, రామచంద్ర నాయుడు, కె వి కే ప్రసాద్, కోటి నాయుడు ఉన్నారు.

నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు :2024-27 కాలపరిమితికి ఎపి ప్రభుత్వోద్యోగుల సంఘం ఎపిజిఈఎ జిల్లా శాఖ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి నాగసాయి మంగళవారం విడుదల చేశారు. నగరంలోని కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో 03.03. 2024 న ఉదయం 9.30 నుండి 11.30 వరకు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామని, స్క్రూటినీ అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు పోటీలో అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. పోటీ అనివార్యమైతే మార్చి 17 వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :35వ జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం కందుకూరు లారీ ఓనర్ అసోసియేషన్ ఆఫీసు వద్ద లారీ ఓనర్లు, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు మ్యాక్సీ క్యాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ బి. విద్యాధరి పాల్గొని మాట్లాడారు. రహదారి భద్రతపై అవగాహన సదస్సును లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గుంటూరు ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ బి శ్రీకష్ణవేణి మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవములను ఆరు డిపార్ట్మెంట్లు కలిసి జరుపుతున్నాయన్నారు. కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వై సుధాకర్ రెడ్డి , నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోపి నాయక్ , కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ సుందర్ రావు , కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఎండి రఫీ , కందు కూరు ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ ఎం శకుంతల , ప్రణవి ఐ హాస్పిటల్ డాక్టర్ ప్రశాంతి ఉన్నారు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

కందుకూరు : 'ఆకలికి అందరూ బంధువులే' అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం దాతల సహాయంతో ఊరిబయట గుడిసెల్లో నివాసం ఉండే 50 మంది పేద వద్దులు, వికలాంగులను,పిల్లలను గుర్తించి వారికి అన్నదానం చేవారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ పేర్కొన్నారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ ఉన్నారు.

మహాసభను జయప్రదం చేయండి : ఎంఆర్‌పిఎస్

రాపూరు : ఈ నెల 10న నెల్లూరు పట్టణంలోని నర్తకి సెంటర్లో జరిగే యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎంఆ ర్‌పిఎస్ నేత రంగయ్య పిలుపునిచ్చారు. రావిగుంటపల్లిలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలతో రంగయ్య సమావేశమై మాట్లాడారు. నాయకులు కర్రీపం వెంకటసుబ్బయ్య అజయ్ శాసన శ్రీనివాసులు సర్వేపల్లి వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనులు ఆపండి..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బండపాలెం, శ్రీరామ్ కాలనీ లో నిర్మిస్తున్న ప్రధాన కాలువ ను మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి పరిశీలించారు. నిర్మిస్తున్న కాలువను అధికారులు కొలతలు వేయకుండా ఏవిధంగా పనులు మొదలుపెట్టారని కాంట్రాక్టర్ను అమె అడిగి తెలుసుకున్నారు. వెంటనే సర్వే చేసి కొలతలు వేసి నిబంధన ప్రకారం కాలవ నిర్మాణం చేపట్టాలని అధికారులను హెచ్చరించారు. రిపోర్టు వచ్చేంతవరకు కాలువ పనులు నిలిపి వేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.కష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

జిఒలను విడుదల చేయాలని డిమాండ్

నెల్లూరు :వైసిపి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె సందర్భంగా కార్మికులతో కుదుర్చుకున్న ' సమ్మె ఒప్పందాలు' కు సంబంధించిన జిఒలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. మంగళవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను జిఒల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విఆర్‌సి గ్రౌండ్ నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామాక్షమ్మ, కె పెంచల నర్సయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 26 నుంచి 16 రోజుల సమ్మె చేపట్టా మన్నారు. సమ్మెను విరమిం పచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వక హామీ ఇచ్చారన్నారు. ఈ హామీలను అనుసరించి ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్, సెమీ స్కిల్ జీతాల చెల్లింపు కోసం ఏర్పాటు చేసిన తొమ్మిది మంది అధికారులు కమిటీ నివేదికను జనవరి నెలాఖరులోపు ఇస్తామని పేర్కొన్నారన్నారు. జనవరి నెల ఫిబ్రవరి మాసం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు నివేదిక విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె ముగింపు సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు సునీల్, అశోక్, రూరల్ కార్యదర్శి ఏ దేశమూర్తి, యూనియన్ నాయకులు లోకేష్, కొండమ్మ, వజ్రమ్మ, రాము, బాలు, శీను, సురేంద్ర, సలోమి, చెన్నయ్య పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-కందుకూరు : ఇంటింటి ప్రచారాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ముమ్మరంగా చేస్తున్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాల పంపిణీ చేశారు. కోవూరు రోడ్డు తూర్పు వైపు, 4వ లైన్ నుంచి 7వ లైన్ ప్రాంతాల్లో రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదని, పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయని స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు పట్ట ణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినీ నిర్మాణం చేపట్టడమే లక్ష్యం అన్నారు. ఎన్నికలకు ముందు స్థానిక ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి కోతలు కోశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్కచోటైనా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించారా అని ప్రశ్నించారు. చెత్తతో పేరుకుపోయిన సైడ్ కాలువలు, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలకు నాగేశ్వరరావును తీసుకెళ్లి స్థానికులు చూపించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్, వార్డు నాయకులు పువ్వాడి రమేష్, నందనవనం రాము, శేఖర్, నందికనుమల లక్ష్మణరావు, పీలా శ్రీనివాసులు, బొట్లగూడూరి శేషగిరిరావు, చల్లా మహేంద్ర, బెజవాడ సుబ్బారావు, ఎండ్లూరి బ్రహ్మయ్య, ముప్పవరపు రమేష్, పాలడుగు వెంకటరావు, చుండూరి మాల్యాద్రి ఉన్నారు.

కొనసాగుతున్న మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని మొండి వారి పాలెం వద్ద రామాయపట్నం ఓడరేవు నిర్మాణ పనుల సమీపంలో సోమవారం చేపట్టిన కర్లపాలెం మత్స్యకారుల ఆందోళన కొనసాగుతోంది. రెండో రోజైన మంగళవారం నిరసన ఉధృతమైంది. కర్లపాలెం సర్పంచి చాపల రమణయ్య ,సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు, చేవూరు సిపిఎం నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నిరసన కొనసాగింది. సిఐటియు నాయకులు మాట్లాడుతూ పోర్టు నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములు పూర్తిగా కోల్పోయిన కర్లపాలెం మత్స్యకారులకు ఎలాంటి సాయం అందకపోగా ఇళ్ల స్థలాలు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. మత్స్యకారులు టెంట్ల వద్ద వంట వార్పు కూడా ఏర్పాటు చేసి పోర్టు లోపలికి ఎలాంటి వాహనాలు వెళ్ళకుండా అడ్డుకున్నారు. రామాయపట్నం పోర్టు అధికారులు ఐవి రెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి పోర్టు నిర్వాసితుల సంఘం శిబిరం దగ్గరకు చేరుకని ఆందోళనకారులతో మాట్లాడారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ బాధితుల అకౌంట్లో పడేంత వరకు నిరసన శిబిరం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దిగి వచ్చి తెట్టు రామాయపట్నం రహదారి పక్కన ఇళ్ల స్థలాలు ఇప్పించి నూతన గృహాలు నిర్మించాలని, భూములు ఉపాధి కోల్పోయిన వారందరికీ పరిహారం చెల్లిస్తేనే ఆందోళన విరమిస్తామని మత్స్యకారులు తెలిపారు. అధికారులు వెన్ను తిరగడంతో ఆందోళన కొనసాగుతుంది.

కోటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పశు వైద్య శాలలో పనిచేస్తున్న సహాయ సంచాలకులు డాక్టర్ టి. కోటేశ్వరరావు బదిలీపై డిఆర్‌డిఎ గుంటూరుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సన్మానం జరిగింది. ఉప సంచాలకులు డాక్టర్ సి హెచ్ వి. ఎస్. చంద్రశేఖరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ గత మూడేళ్ల నుంచి విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పనిచేసారని కొనియాడారు. కందుకూరు పశు వైద్యాశాలకు ఇన్‌ఛార్జిగా వచ్చిన వి.వి. పాలెం సహాయ సంచాలకులు డాక్టర్ కె వి.బ్రహ్మయ్య, సన్మాన గ్రహీత కోటేశ్వరరావు మాట్లాడారు. బదిలీ పై వేరే మండలాలకు వెళ్లిన పశు సహాయకులను అమర్నాథ్, ఖాదర్ వలి, క్రాంతి కుమార్‌లను సన్మానించారు. మాచవరం, కోవూరు పశు వైద్యులు డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ సుధాకర్, పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు పి. విజయ, జి. విజయ సాగర్ ఉన్నారు



మైనర్లకు మద్యం అమ్మడం నిషేధం

ప్రజాశక్తి-కావలి : 18సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మకాలు నిషేధం అని ప్రముఖ న్యాయవాది, ఇన్నల సాయిప్రసాద్ తెలిపారు. ఇటీవల కాలంలో తరచూ మైనర్లు కూడా యాక్సిడెంట్లకు గురవుతూ, తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని మద్యం అమ్మకాలు జరిగే షాపుల్లో కానీ, ప్రదేశంలో కానీ విధిగా మైనర్లకు మద్యం అమ్మడం జరుగదు అని ఆబ్కారీ శాఖ వారికాని, ప్రభుత్వం వారు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త, ఎస్.సి. అండ్ ఎస్‌టి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. కావున తక్షణమే మద్యం షాపులముందు బోర్డులు ఏర్పాటు చేసి, యాక్సిడెంట్లను నివారించే ప్రయత్నం చేయాలన్నారు. అలాగే డ్రగ్స్ డ్రైవింగ్‌ను కూడా అరికట్టాలన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని దుంపవారిపల్లి గ్రామంలోని ఎస్‌టి కాలనీ ప్రజలు భయాందోళన చెందుతున్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ డిజిఎ షేక్ కరిముల్లా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా మెయిన్ లైన్ తెగి పడటంతో అక్కడ రైతులు భయాందోళనకు గురై ట్రాన్స్‌ఫారం ను ఆపివేశారు. ఈ సంఘటన జరిగి 20 రోజులు గడుస్తున్న ట్రాన్స్‌కో విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని సంబంధిత జూనియర్ లైన్‌మెన్ గ్రామ ప్రజలకు అందుబాటులో లేక ఎన్నిసార్లు ఫోను చేసిన జరిగిన సమస్యకు పరిష్కారం లేక పంచాయతీ రైతులు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంటు లైన్లు మరమ్మతు చేసి భయాందోళనలతో ఉన్న గ్రామ ప్రజలను ఆదుకొనేందుకు వెంటనే స్పందించి పునరుద్ధరించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సీతారామపురం : మండల పరిధిలోని గుండుపల్లి, మారంరెడ్డిపల్లి, గంగవరం, అయ్యవారిపల్లి గ్రామాలలో ఇటీవల ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత మెగా క్యాంప్ నిర్వహించారు. వైద్యశిబిరం ద్వారా కంటి సమస్యలు చూపించుకున్న 100 మందికి పైగా రోగులకు కంటి అద్దాలను ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. గ్రామస్తుల్లో కంటి సమస్య ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం చేయిస్తారు. ఎంతోమంది పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ చేయూతనిస్తున్న కాకర్ల సురేష్ గొప్ప నాయకుడని ప్రశంసిస్తూ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుండుపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాగి సుబ్బయ్య (గంగవరం) మాజీ సర్పంచ్ దుగ్గయ్య, ట్రస్ట్ సభ్యులు ముత్యాల సుమన్ బాబు, తిరుపతయ్య, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరు గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్‌బాబు మంగళవారం రైతులకు ఉచితంగా ఎలుకల నివారణ మందు బ్రోమాడియోలిన్‌ను పంపిణీ చేశారు. బ్రోమాడియోలిన్, నూకలలో కలిపే విధానం ఎలుకల కన్నాలలో ఏ విధంగా పెట్టాలో అనే విషయాలను రైతులకు వివరించారు. అందరూ సామూహికంగా వరి పొలంలో ఈ ఎలుకల మందును వాడడం ద్వారా ఎలుకల ద్వారా పంట నష్ట పోకుండా రైతులు కాపాడుకోవచ్చునని రైతులకు వివరించారు. రైతులు స్వయంగా వరి నూకలు, ఆయిల్ తెచ్చుకొని మందు కలిపే విధానం ప్రదర్శించి రైతులకు మందు కలిపిన వరి నూకలు ఇచ్చి వాటిని ఎలుకల బొరియలలో ఉంచడం ద్వారా ఉధృత్తిని అరికట్టవచ్చని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి చంద్రశేఖర్, మహిమలూరు ఎంపిఇఒ షేక్ ఖాజా నవాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా జనసేన

ప్రజాశక్తి-కావలి : జనసేన నాయకుడు సిద్ధు చేపట్టిన "జనంలోకి జనసేన" కార్యక్రమం 181వ రోజు మంగళవారం కావలి పట్టణంలోని వెంకటేశ్వర హాల్ వద్ద భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించారు. కార్యక్రమంలో సిద్ధు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని టిడిపి, జనసేన ప్రభుత్వం వచ్చాక కార్మికులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్నీ రకాల కార్మికులు నష్టపోయారని తెలిపారు. జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, కాపు నాయకులు తోట వెంకటశేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, పుల్లయ్య, సాయి, ప్రవీణ్, లక్ష్మణ్, రామకృష్ణ, జయరాం, బ్రహ్మయ్య, ఈశ్వర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరువ్యాపారులతో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి : తనను గెలిపించమంటూ "గడప గడపకు" కార్యక్రమం ద్వారా కావలి నియోజకవర్గంలోని దాదాపు 93వేల ఇళ్లకు వెళ్లి ప్రచారం పూర్తి చేసిన కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చివరకు మిగిలిపోయిన పండ్ల వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారుల వద్దకు మంగళవారం చేరుకొని తన ప్రచారం చేస్తున్నారు. కావలి ట్రంక్ రోడ్డు లో వ్యాపారస్తులను చిరునవ్వులతో, ఆప్యాయంగా పలకరిస్తూ, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని మరో అవకాశం తనకు కూడా కల్పించాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కోరుతున్నారు. ఎన్నికలకు మరో 2నెలలకుపైగా సమయమున్నా కూడా ఇప్పటికే అయన పూర్తి చేయడం విశేషం. చివరకు రోడ్డు పక్కన వ్యాపారులనుకూడా వదలకూడదనే ఆయన సంకల్పం విజయానికి కారణం అవుతుందని పలువురు ప్రజలు వ్యాఖ్యనిస్తున్నారు.

తాగునీటికి కటకట..



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో భారీగా నీరు ప్రవహించే వంకకు అడ్డుగా మూగ జీవాలు నీరు తాగేందుకు చెక్ డ్యామ్‌ను నిర్మించారు. ఆ చెక్ డ్యామ్‌కు దగ్గరలో కడప జిల్లాకు చెందిన వ్యక్తి ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి మరో 6ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొబ్బరి, మామిడి చెట్లు నాటియున్నారు. ఆ భూముల్లో బోర్లు వేసి యున్నను చెక్ డ్యామ్‌లో ఉన్న నీటినికిలో మీటర్ పొడవున పైపులు ద్వారా చెట్లకు నీరు సరఫరా చేయడంతో మూగజీవాలు దాహార్తితో అల్లాడుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. చెక్ డ్యామ్‌లో నీటిని తరలించవద్దని పొలం యజమానికి పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోవడం లేదని ఈ వేసవిలో మేతకోసం పొలం వెళ్లిన మూగ జీవాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యామ్ నుండి వేసిన పైపు లైన్ను తొలగించి వేసవిలో మూగజీవాల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరారు.

'రక్తదానం' గొప్పది



ప్రజాశక్తి-కావలి రూరల్ : రక్తదానం ప్రసవించే తల్లులకు, క్షతగాత్రులకు ప్రాణంపోసే అపూర్వమైన బహుమతి అని జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎ వి హనుమకుమార్ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని మాతినవారిపాలెం మండల ప్రజాపరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, రక్తదానంపై అవగాహన కల్పించారు. హనుమకుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు లోపల, సాధారణ ఆరోగ్యం ఉన్న వారంతా రక్తదానం చేయవచ్చన్నారు. విద్యార్థులకు అవగాహన నిమిత్తం ఉపాధ్యాయులు వి రాధాకృష్ణ, వి రామచంద్ర, రమణ కుమార్, పూర్వ విద్యార్థులు వంశీకృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు రక్తదానం చేశారు. 80మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచరిత, ప్రభాకర్, జగన్మోహన్ పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయని సిఎం జగన్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట తప్పను, మడమ తిప్పను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్‌ను రద్దు చేస్తానని చెప్పారని నేటికి పరిష్కరించలేదని యుటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మార్సీ ఓపిఎస్ అమలు చేస్తారో లేదో మాకు ఓటు అని ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ఇవ్వని వారిని కాలర్ పట్టుకొని నిలదీసే ఈ పరిస్థితి వచ్చేది.. అని ప్రశ్నించారు. ప్రభుత్వం రావాల్సిన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నీ రివర్స్‌లో చేయడం దుర్మార్గమైన, హేయమైన చర్యగా వర్ణించారు. సిపిఎస్ రద్దు చేసి మాట నిలబెట్టుకుంటారా మీరే తేల్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ షేక్ గౌస్ బాషా, సిపిఎస్ నాయకులు నాగరాజు, శ్రీలత, అరుణశ్రీ, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, మహిళా కార్యదర్శి వి.రాజ్యలక్ష్మి, శైలజ, రిపోర్టర్‌బాబు, లక్ష్మి, గురుప్రసాద్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : యుటిఎఫ్ రాష్ట్ర పిలుపుమేరకు స్థానిక మండల విద్యా వనరుల కార్యాలయం సమీపాన మన ఓటు మన భవిష్యత్తు అనే నినాదంతో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్లను యుటిఎఫ్, రెవెన్యూ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తానని నాలుగు సంవత్సరాలు ఆయినప్పటికీ రద్దు చేయకపోగా జిపిఎస్ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి సిపిఎస్ ఉద్యోగులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఓపిఎస్ పై యుటిఎఫ్ నాయకులు ప్రస్తుత అధికార పక్షానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు ఫాప్స్ కూడ ద్వారా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పాతపెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని చేపట్టాల్సిందిగా వినతులను పంపించినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు మండల నియోజకవర్గస్థాయి నాయకులకు వినతుల ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి వెంకటేశ్వర్లు, అసోసియేట్ కార్యదర్శులు పేరాల శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు జి.బాలకృష్ణారెడ్డి, ఎ.ప్రసాద్, బి.సుబ్బారావు, వై.లక్ష్మయ్య, సురేష్, ఎ.సురేష్, డి.వెంకటేశ్వర్లు, సిహెచ్.బాల గురవయ్య, జె.ఆనందేశ్వరయ్య పాల్గొన్నారు.

సీతారామపురంలో..

నా ఇంటిని స్వాధీనం చేసుకున్నారు..

- న్యాయం చేయండి సారూ.. వృద్ధురాలి ఆవేదన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఓ పేద వృద్ధురాలి ఇంటిని మోసం చేసి సంతకాలు చేయించుకొని రోడ్డుపై వదిలేశారు. బాధిత రాలి వివరాల మేరకు..నా పేరు జంపాల తులశమ్మ నాకు 73 సంవత్సరాల వయసు.. నాది బుచ్చిరెడ్డి పాలెం కోవెలి మిట్ట నెల్లూరు జిల్లా.. నాకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నా మూడో కూతురు చనిపోతే తనకి ఆడపిల్ల సంవత్సరం బిడ్డ.. ఆ బిడ్డని పెంచి పెద్ద చేసి పెళ్లి చేశాను. నాకు ఇల్లు ఉంది. నా మనవరాలు ప్రవంతి భర్త సూరిశెట్టి సునీల్ నన్ను మంచిగా వాళ్ళ ఇంటికి తీసుకెళ్లి జగనన్న డబ్బులు ఇప్పిస్తాన్నాడని నా చేత వేలిముద్ర వేయించుకున్నాడు. నాకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. మరలా నన్ను తీసుకొచ్చి బుచ్చిరెడ్డిపాలెం రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. నాకు ఆరోగ్యం బాగాలేదు. ఏమని అడిగితే నేను చూడను పో అంటున్నారు. నేను బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టాను. పోలీసులు పిలిపిస్తామని పది రోజులు అవుతున్నా ఏమని అడిగితే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిఏ శేషయ్య ఫోన్ చేశారు, మాకేమీ సమాధానం చెప్పట్లేదు. నాకు మీడియా సహాయం చేస్తుందని కోరుకుంటున్నాను.

డీ వార్మింగ్ డే పై అవగాహన

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శేషగిరిరావు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి నేషనల్ డీ వార్మింగ్ డే పై మండల లెవల్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. 9న జరిగే నేషనల్ డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు నమిలి మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టర్‌ను విడుదల చేసి కట్టను పంపిణీ చేశారు. డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఇఒ మల్లయ్య పాల్గొన్నారు.

'బిఎస్ఆర్' చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు, అభిమానులు

'బిఎస్ఆర్' సేవలు ఆదర్శనీయం

- ప్రముఖ కార్డియాలజిస్ట్ తూమాటి రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి సేవలు ఆదర్శనీయమని ప్రముఖ కార్డియాలజిస్ట్ తూమాటి రామకృష్ణారెడ్డి (అమెరికా) పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్‌లో డాక్టర్ బి.సుందర రామిరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, పెద్దఎత్తున అభిమానుల నడుమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ తూమాటి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బిఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ తూమాటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేనివి అనాడే ఎంతోమందికి ఉచిత వైద్యం చేస్తూ మూడుసార్లు ఎంఎల్‌ఏగా రాజకీయాల్లో అజాతశత్రువుగా, ప్రజలలో ఆదరాభిమానాలు పొంది ప్రజల గుండెల్లో గుర్తుండిపోయే ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు. అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు రోగులకు పండ్లు, బ్రెడ్ జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ఎంఒ ఉషాసుందరిలతో కలిసి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుందర్ రామిరెడ్డి సతీమణి అరవిందమ్మ, వారి కుమార్తె మైథిలి, (యుఎస్ఎ) బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ షకీలా, మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, అల్లారెడ్డి ఆనందరెడ్డి, దొరసానమ్మ, శశికళ, (యుఎస్ఎ) కోడూరు నారాయణరెడ్డి, కోడూరు కౌసల్యమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ దీప్తి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ శివశంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ రిటైరీ సంక్షేమ సంఘం డైరీలు - 2024 మంగళవారం కావలి డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఛాంబర్‌లో రెవెన్యూ డివిజన్ అధికారి వి.కె.శీనానాయక్ ఆవిష్కరించారు. అనంతరం కావలి సబ్ ట్రెజరీ కార్యాలయములో కావలి అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఆర్.జగజ్జీవన్‌రామ్‌కి రెవెన్యూ డైరీని అందించారు. తదుపరి విశ్రాంత రెవెన్యూ రిటైరీ సభ్యులకు డైరీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి డివిజనల్ విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు సిరాజ్ అహమద్ బేగ్, సంఘ కార్యదర్శి ఎం.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నూరుశాతం రికవరీ చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విఒఎలు వందశాతం ఆగి ఉన్న బకాయిలను రికవరీ సాధించాలని వైఎస్ఆర్ క్రాంతిపథం పథకం ఎపిఎం ఖాజారంతుల్లా పేర్కొన్నారు. మంగళవారం ఉదయగిరి మండలంలో వైఎస్ఆర్ క్రాంతిపథ పథకంలో పనిచేసే విఒఎలు స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం రికవరీ సాధించాలని ఎపిఎం పేర్కొన్నారు. ఆయన స్థానిక స్త్రీశక్తి భవనంలో విఒఎలు, సిసిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులతో కలిసి జలజీవన్ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. అందుకు సంబంధించి బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలన్నారు.

'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఆశావర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఈ8 తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు చాన్‌బాషా కోరారు. మంగళవారం మండలంలోని మైపాడు గ్రామంలో ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు మండల నాయ కులు చాన్‌బాషా సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం, బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశావర్కర్లు 8న చలో విజయవాడ కార్యక్రమంలో అధికసంఖ్యలో ఆశావర్కర్లు పాల్గొని విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఆశావర్కర్లపై విపరీతమైన పని భారం పెరిగిందన్నారు. పదివేల వేతనంతో 24 గంటలు వెట్టి చాకిరి చేపిస్తున్నారు. ఇతరసిబ్బంది చేయాల్సిన అనేక పనులను బెదిరించి వేధించి ఆశావర్కర్లతో చేయిస్తున్నారు. విధి నిర్వహణలో నెలకు రూ.3వేల నుండి రూ.4వేలు వారి చేతి డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయకపోవడంతో సొంత ఫోన్లు కొని పని చేయాలని లేకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారుల బెదిరింపులు ఎక్కువయ్యాయన్నారు. అధికార పూర్వకంగా నాలుగు యాపులు అనధికారికంగా 10 యాప్‌ల ద్వారా పని చేయిస్తున్నారు. ఆన్‌లైన్ వర్క్‌తో పాటు 26 రకాల రికార్డ్ కొని రాయాలని హింసిస్తున్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక ఆశ వర్కర్లు తీవ్ర ఒత్తిడికి గురై అనారోగ్యాలు అనేకమంది చనిపోయారు. వారికి ప్రభుత్వం కనీసం నష్టపరిహారం కూడా చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు ఆశావర్కర్స్ యూనియన్ ఇందుకూరుపేట మండల కృష్ణమ్మ, అమ్మని, సుజాత, ప్రమీల, ధనమ్మ, వసంత, జ్యోతి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి అనంతసాగరం : ఆశావర్కర్లకు కనీస వేతనం, బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఫిబ్రవరి 8న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఆశావర్కర్ల యూనియన్ సమావేశంలో కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశావర్కర్లపై విపరీతమైన పనిభారం పెరిగిందన్నారు. రూ.10వేల వేతనంతో 24 గంటలు వెట్టి చాకిరి చేపిస్తున్నారని, ఇతర శాఖల సిబ్బంది చేయాల్సిన పనులను బెదిరించి ఆశావర్కర్లతో చేయిస్తున్నారని తెలిపారు. అధికార పూర్వకంగా నాలుగు యాప్‌లు అనధికారికంగా 10యాప్‌ల ద్వారా పని చేయిస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్ వర్క్‌తో పాటు 26 రకాల రికార్డ్ కొని రాయాలని హింసిస్తున్నారన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక ఆశావర్కర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఆశావర్కర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు, అలాగే రిటైర్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశావర్కర్లకు వర్తింప జేయాలన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 8న విజయవాడలో జరిగే మహాధర్నాలో ఆశా వర్కర్లు అధిక పాల్గొని జయప్రదం చేయాలి కోరారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, ధనమ్మ, వసంత, జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్వర్‌బాషా

ప్రజాసంక్షేమం జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-జలదంకి

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జలదంకి మండలంలోని గోపన్నపాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం సమదృష్టితో పాలన సాగిస్తూ, సచివాలయ వ్యవస్థతో అందరికీ ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ గండు వెంకారెడ్డి అధ్యక్షతన జరిగింది. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఆయా కుటుంబాలకు ఎంతమేర లబ్ధి చేకూరిందనే విషయాన్ని వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకుల ఆధ్వర్యంలో మేకపాటికి ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ జనరల్

రాజగోపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

సెక్రటరీ దామెర్ల దేవదాసు, జిల్లా రైతు విభాగ జనరల్ సెక్రెటరీ రావిప్రసాద్ నాయుడు, జిల్లా ప్రచారప్రధాన కార్యదర్శి అంకినపల్లి నర్సింహారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివలీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల రైతు విభాగ అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, సర్పంచులు తమ్మినేని సతీష్‌బాబు, బోడిమల్ల కృష్ణారెడ్డి, వాకా గోపాల్ రెడ్డి, నాయకులు పసుపులేటి ప్రసాద్, గుమ్మిడి రమేష్, కాకాణి మహదేవయ్య, గుమ్మలంపాటి కళ్యాణ్, సుబ్బారావు, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో బాలుడి మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని కనుపూరుపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన ఒడిగి వెంకటకళ్యాణ్ (13) నీట మునిగి మృతి చెందిన బాలుడి మృతదేహాన్ని మంగళవారం వెలికితీశారు. మురుగళ్ల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదివే వెంకట కళ్యాణ్ సోమవారం మేకలను తోలుకొని వెళ్లారు. తమ కాలనీ పక్కనే చెరువు సమీపంలోని పొలాల్లోకి మేకలు వెళ్లడంతో వాటిని తోలేందుకు పరుగులు తీయడం చుట్టుపక్కల వారు గమనించారు. ఇంటికి మేకలు వచ్చాయి కానీ బాలుడు రాలేదు. దాంతో తల్లి బంధువులు అతని కోసం గాలించారు. చెరువు కట్ట పక్కనే చెప్పులు ఉండడంతో అనుమానంతో అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది చెరువులో గాలింపులు చేసి బాలుడు మృతదేహాన్ని వెలికి తీసింది. ప్రమాదవ నీటి మునిగి చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రాజుపాలెం బస్టాండ్ వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం కావడంతో రక్తపు మడుగులో ఉండగా అటు వైపు వెళ్తున్న వారు చూసి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన వారు హుటాహుటిన ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.

తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామ పురం తహశీల్దార్‌గా ఎ.వి.కృష్ణారెడ్డి మంగళ వారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యత లను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

10న ఆర్‌టిసి కార్మికుల రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 10వ తేదీన కావలి ఆర్‌టిసి డిపో ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం బస్టాండ్‌లో బ్యానర్ ఆవిష్కరణ, రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మనదేశంలో ప్రతీయేటా ఒక లక్షా నలభై వేలమంది రోడ్డు ప్రమాదాల కారణంగా చనిపోతున్నారన్నారు. సకాలంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పాటు, రక్తం అందుబాటులో ఉంటే వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తకేంద్రాలలో రక్తనిల్వలు సమృద్ధిగా ఉంచడంలో రవాణా కార్మికుల బాధ్యత కూడా ఉండాలనే భావనతో రాష్ట్ర వ్యాప్తంగా 10న ఎపిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తోందని డిఎం వివరించారు. అందులో

మాట్లాడుతున్న ఆర్‌టిసి నాయకులు

భాగంగా కావలి డిపోలోని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, అద్దె బస్సుల సిబ్బంది, బస్టాండ్ వ్యాపారులు తదితరులతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కె.రవికుమార్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, మార్కెటింగ్ టీమ్ సభ్యులు ఎస్‌కె ఎం మస్తాన్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : ఎన్నికల సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా ఈపూరు మండలం నుండి కావలి మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె నగేష్‌ను మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఆనేమడుగు ఎంపిటిసి వై.దాస్, జెడ్‌పిటిసి కే శ్రీనివాసులు, మండల సచివాలయాల కన్వీనర్ శ్రీను, పెద్ద పట్టపాలెం సర్పంచ్ బాబు, తాళ్లపాలెం సర్పంచ్ సురేష్, సర్వాయిపాలెం వైసిపి నాయకులు కోటేశ్వరరావు, శ్రీనివాసులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఎపిసిసి అధికార ప్రతినిధిగా సురేష్ బాబు

ప్రజాశక్తి-కావలి :

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా లేళ్లపల్లి సురేష్ బాబును ఎపిసిసి నియమించింది. కాగా 2021 సంవత్సరం నుండి ఆయన పిసిసి సభ్యులుగా, పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. ఆయన పదవిని కొనసాగిస్తూ 5న ఆయనను కొనసాగిస్తూ తిరిగి నియామక ఉత్తర్వులు ఎపిసిసి పంపింది. నూతన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వై.ఎస్.షర్మిల నాయకత్వాన్ని బలపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేస్తానని సురేష్‌బాబు పేర్కొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మార్చిలోపు శకునాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఇంటిపన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి కోరారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధికి, పిడబ్ల్యూఎస్, డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ మరమ్మతులు, అవసరమైన చోట కొత్త స్కీము ఏర్పాటుకు ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా రాబోవు ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలో మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు, తాగునీరు, పారిశుధ్యం మెరుగు అభివృద్దే ధ్యేయంగా ప్రణాళికలు తీర్మానం చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములుతో కలిసి 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాల నడపాలని, తద్వారా ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అనంతరం పట్టణంలోని అభిరాం హాస్పిటల్ ప్రాంగణంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా గుడ్ సమారిటన్ అంశంపై వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దాంతో పార్టీ ప్రమాదాన్ని చూసి చేయాల్సిన పనులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మనం రోడ్డు ప్రయాణంలో ఉన్నప్పుడు ఎక్కడైనా యాక్సిడెంట్లు జరిగితే హాస్పిటల్లో చేర్పించి ప్రమాదం నుండి కాపాడాలని, లేదా పోలీసులకు వెంటనే తెలియపరచాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు, వారి సిబ్బంది, అభిరామ్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నా తండ్రి **ఎస్.కె.ఖాదర్ సాహెబ్** S/o **ఎస్.కె.ఖాసింసా** ద్వారా నాకు సంక్రమించిన స్థిరాస్తి సెటిల్ మెంట్ ఒరిజినల్ **డాక్యుమెంట్ నెం1963/1955.** పోయినది. ఈ రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌ను జెరాక్స్ తీయించేందుకు **తే02-02-2024ది.**న కావలి లోనిఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద జెరాక్స్ షాప్ కు పోవుచుండగా పోయినది. దొరికినవారు కింది అడ్రెస్ కు చేర్చగలరు.

ఇట్లు,
ఎస్. కె. మహబూబ్,
డోర్ నెం.11-11-12. కసాయి వీధి కావలి.
Cell : **9959789509**

డాక్యుమెంటు పోయినది

భవాని శేఖర్, తండ్రి **భవాని రాజగోపాల్ ఆచారి,** బెంగుళూరు. నేను **తేది:2-2-2024**న నా ఒరిజినల్ రిజిష్టరు వీలునామా **డాక్యుమెంటు నెం.266/2007** నరుకూరు రోడ్డు, నెల్లూరు. నేను నా స్నేహితుడు ఇద్దరు కలసి మోటారు బైక్‌లో స్నేహితుడు ఇంటికి **డాక్యుమెంటు నెం.266/2007** తీసుకొనిపోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు వీలునామా ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

భవాని శేఖర్,
తండ్రి **భవాని రాజగోపాల్ ఆచారి,**
డోర్ నెం.669, గిడ్డంగి వీధి, చిన్నబజారు,
నెల్లూరు. సెల్: **90361 21950**

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

కరపత్రాలను చూపుతున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీ చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వరిగొండ, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో కీలకంగా పనిచేస్తూ సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరోనా విపత్కర కాలంలో సైతం తమ ప్రాణాలను తెగించి పనిచేసిన ఆశా వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండడం శోచనీయం అన్నారు. ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఆశా వర్కర్లకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని తెలిపారు. అదేవిదంగా రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సహకారం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచి జీఓ ని వర్తింప చేయాలన్నారు. కోవిడ్ కాలంలో 2020 మార్చి నుంచి మరణించిన వారికి పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, మండల అధ్యక్షులు రేణుకమ్మలు మాట్లాడుతూ డిమాండ్స్ సాధన కోసం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి విజయవాడలో జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్క ఆశ వర్కర్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరిగొండ పిహెచ్‌సి విజయమ్మ, హేమ, ఎ.దేవసేన, ఎస్.కే రజియా, చందన, శిల్ప, దీనమ్మ, శైలజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

వరిగొండలో పొలంబడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారి కండ్రిగ గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి వి.వి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఇందుకూరుపేట వ్యవసాయసహాయ సంచాలకులు ఏ.రాజకుమార్, ఆత్మ పీడీ దొరసాని, డీపీడీ శివనారాయణ, డిఆర్‌సి ఏఓ . వాసు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమంత్, శివ కుమార్ తదితరులు పాల్గొని రైతులకు పొలంబడి పై అవగాహన కల్పించారు. రైతు పూసల మల్లికార్జున పొలంలో ఆత్మ ఆధ్వర్యంలో పొలంబడి నిర్వహించారు. లింగా కర్షక బుట్టలు పొలం లో అమర్చుట వాటి ఉపయోగాలు రైతులకు వివరించారు. ట్రైకోగ్రామ కార్డులు పొలంలో అమర్చి వాటి ఉపయోగాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో 25 మంది రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

30వరోజు 'ఒక్కడే ఒంటరిగా'

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: 30వ రోజు ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం తన క్యాప్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈసంద ర్భంగా ఆయన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మిమల్ని మళ్లీ ఎంఎల్ ఎగా గెలిపించు కుంటామని సమావేశంలో అందరూ ముక్తకంఠంతో పలికారు. సమావేశంలో పాల్గొన ప్రతి ఒక్కరీ దగ్గరకు వెళ్లి తాను తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తు న్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

పలు సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ స్థాయి వికలాంగుల సమావేశాన్ని 8వ తేదీన ఉదయగిరిలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదోని రమణయ్య మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను, ఆర్థిక పరిస్థితులను బట్టి వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చే రూ.3వేల పింఛన్ సరిపోవడం లేదని దానిని రూ.10వేలకు పెంచాలన్నారు. ఇచ్చే ఐదు కిలోల బియ్యం సరిపోవడం లేదని కాబట్టి జిఒ నెంబర్ 26, 29 ప్రకారం అంత్యోదయ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం 35 కేజీల రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుంది కానీ, రాష్ట్రంలో అంత్యోదయ యోజన ద్వారా రేషన్ బియ్యం పంపిణీ జరగడం లేదన్నారు. సత్వరమే అంత్యోదయ యోజన రేషన్ కార్డులను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఇతర వివరాలకు 73372 68192, 9492680279 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సోమిరెడ్డిపై వైసిపి మండిపాటు

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కోర్టులో జరిగిన ఫైల్స్ చోరీ కేసులో తమ నాయకులు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సిబిఐ ఇచ్చిన క్లిన్ చిట్‌తో మాజీ మంత్రి సోమిరె డ్డి చంద్రమోహన్ రెడ్డికి మతి భ్రమించిందని మండల వైసీపీ నాయకులు అన్నారు. మంత్రి గోవర్ధన్ రెడ్డికి సిబిఐ క్లిన్ చిట్ ఇవ్వడాన్ని పురస్కరించుకొని వైసీపీ నాయకుల సంబరాలపై సోమిరెడ్డి చేసిన వి మర్శలను మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, తదితరులు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమిరెడ్డి దిగజారిపోయి మాట్లాడుతున్నారని ఆరోపించారు. తమ నాయకులు, మంత్రి కాకాణి చేతిలో ఘోరఫరాజయాన్ని చవి చూశారన్నారు. ఇప్పటికే సర్వేపల్లి నియో జకవర్గం ప్రజలు మూడుసార్లు ఓడించినా సోమిరెడ్డికి బుద్ధి రాకపోవడం సిగ్గు చేటన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మంత్రి గోవర్ధన్‌రెడ్డిపై సో మిరెడ్డి కేవలం రాజకీయ దురుద్దేశంతోనే తప్పు డు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధి మినహా మరో ద్యాస లేని నాయకులు మంత్రి గోవ ర్ధన్ రెడ్డి అ కొనియాడారు. మరోమారు మంత్రి గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు, ఎఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జెడ్పిటీసి చిరంజీవి గౌడ్, జెడ్పిటిసి శేషమ్మ, తిరుపతయ్య పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు నగరం 31వ డివిజన్‌లో 46 లక్షల రూపాయలతో రామకోటయ్య నగర్‌లో రోడ్డు నిర్మాణ పనులను మేయర్ స్రవంతి జయవర్ధన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి మన 31 వ డివిజన్ ఇన్‌ఛార్జిలు అయినటువంటి ఆదిరెడ్డి, సుబ్బారెడ్డి, టీవీఎస్ కమల్, నవీన్ డివిజన్ పెద్దలు అడిగిన వెంటనే ప్రభాకర్ రెడ్డి 46 లక్షల రూపాయలతో ఈ రోడ్డుని శాంక్షన్ చేశారు. రెండు వారాల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు, పర్యటనలో ప్రజలు 100మీ. సిమెంట్ రోడ్డు కావాలని అడిగారు. అడిగిన వెంటనే 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు శాంక్షన్ చేయించారు. గడిచిన సంవత్సర కాలంలో ఒక్క 31వ డివిజన్‌లో 7కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని మేయర్ తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివద్ధి పనులు, ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పన విషయం లో ఎంత చిత్త శుద్ధితో ఉందో చెప్పడానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో గడిచిన సంవత్సర కాలం లో జరిగిన అభివద్దే నిదర్శనం అన్నారు. ఆదాలను ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇచ్చి మరింత అభివద్ధికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్న అన్నారు.కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోయిళ్ళ ఆది రెడ్డి, సుబ్బా రెడ్డి, టీవీఎస్ కమల్, నవీన్, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-నెల్లూరు: రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి తగినన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ చేపట్టే క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా తాను పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రాలేదని బాధపడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి ఎం సివిల్ సప్లైస్ లక్ష్మీ నరసింహారావు, డీఎస్ఓ వెంకటరమణ, డిటిసి చందర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారి రామకష్ణ, ఏడి మార్కెటింగ్, సివిల్ సప్లై ఎ యస్ ఓ లు, డీటీలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

నేడు 'కృష్ణ చైతన్య'లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: స్థానిక కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో నేడు యువతకు నైపుణ్యం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సు చర్చా కార్యక్రమం జరుగునని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొ న్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించ నున్నారని తెలిపారు.

ఆర్థిక లేఖలపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని పొదుపు సంఘాల సమైక్య సభ్యురాళ్లకు పొదుపు ఆర్థిక లేఖలపై మంగళవారం నాబార్డ్ ఎజిఎం రవిసింగ్, కెనరా బ్యాంక్ రీజినల్ అధికారి హుస్సేనయ్య, కెనరా బ్యాంక్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామపురం ఫైనాన్సర్ లెటర్స్‌పై మహిళలకు పొదుపు సంఘాల వల్ల ఆర్థికంగా సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంతో సంఘాలను పటిష్టపరుచుకుంటూ వారి ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దానితో పొదుపు చేస్తూ ఒక్కో సభ్యురాలికి సుమారు లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయడంలో కెనరా బ్యాంకు ముందంజలో ఉందన్నారు.చిన్నచిన్న వ్యాపారాల ద్వారా కుటుంబాలను ఆర్థికంగా మెరుగుపరుచుకోవచ్చని కనీసం నెలకు రూ.10వేలు సంపాదించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజరు సందీప్, డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎంబిడబ్ల్యూ సుధాకర్ రావు, సిసిలు, సంఘ బంధం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

9న డీ వార్మింగ్ డే

ప్రజాశక్తి-నెల్లూరు: చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు జిల్లావ్యాప్తంగా ఈనెల 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన (డీ వార్మింగ్ డే) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ హరి నారాయణన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జాతీయ నలుపురుగుల నిర్మూలన కార్యక్రమం పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.తొలుత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పెంచలయ్య నులిపురుగుల నిర్మూలనకు సంబంధించి చేపట్టిన ప్రణాళికను అధికారులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, డిపిఓ సుస్మిత, డిఈవో గంగా భవాని, ఆర్ఐవో శ్రీనివాసులు, సిడిపివో అనూరాధ, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

'బండి' మాటలు హాస్యాస్పదం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందున అవసరమైతే సమ్మె చేస్తామంటూ ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తెలిపారు. మంగళవారం నగరంలో నిర్వహించిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు ఎలా చేయాలో, ఉద్యమ స్ఫూర్తి ఎలా ఉంటుందో అంగన్వాడీ సంఘాలను చూసి ఎన్జీఓ నేతలు తెలుసుకోవాలని సూచించారు.